# ఫలవంతమైన బోధనా ప్రణాళిక

1. ఓ విద్యా సంవత్సరంలో పూర్తి చేయాల్సిన విషయాలను, లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి సబ్జెక్టులో తయారు చేసే పథకం?

జ. వార్షిక పథకం

2. వార్షిక పథకాన్ని ఎపుడు తయారు చేయాలి?

జ. విద్యా సంవత్సరం ఆరంభంలో

3. ఉపాధ్యాయుడు తాను బోధించే సబ్జెక్టుకు సంబంధిత తరగతికి ఏ పథకాన్ని తయారు చేసుకోవాలి?

జ. వార్షిక పథకం

4. జీవశాస్త్ర పాఠ్యాంశాలు, ఋతువుల గురించి సహజ వనరులు వినియోగించి బోధించడానికి ఏ ప్రణాళిక అవసరం?

జ. వార్షిక పథకం

5. ప్రస్తుతం మాధ్యమిక పాఠశాలలో అమల్లో ఉన్న పథకం?

జ. వార్షిక పథకం

6. నిర్ణీత కాలంలో ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా పాఠ్య విభాగాలను పూర్తి చేసే పథకం?

జ. వార్షిక పథకం

7. వార్షిక పథకం పట్టికలోని అంశాలు?

జ. 1) పాఠశాల పేరు 2) పాఠ్యాంశం 3) తరగతి 4) కేటాయించిన మొత్తం పీరియడ్‌లు

8. ఓ కేంద్రీయ ఇతివృత్తం చుట్టూ వ్యవస్థీకరించిన కృత్యాలు, అనుభవాలు, అభ్యసనానికి తోడ్పడే పాఠ్య విషయ భాగాన్ని ఏమంటారు?

జ. యూనిట్ లేదా పాఠ్య విభాగం

9. పరస్పర సంబంధం ఉన్న ఓ సుదీర్ఘమైన సబ్జెక్టు విషయాన్ని యూనిట్ అంటారు అని అన్నది?

జ. ప్రెస్టన్

10. జీవశాస్త్రంలోని ముఖ్య భావాలను బోధించడానికి ప్రభావితంగా వ్యవీస్థకరించిన సబ్జెక్టు విషయం?

జ. యూనిట్

11. ఓ బోధనా యూనిట్‌కు విషయ భాగంతో ఎంత సంబంధం ఉందో అందించే సాధనాలతో కూడా అంతే సంబంధం ఉందని పేర్కొన్నది?

జ. దర్బర్ అండ్ కొల్లెట్

12. ఓ యూనిట్‌ను ఒకే రకమైన బోధనా పద్ధతిగా భావించడాన్నేమంటారు?

జ. యూనిట్ పద్ధతి

13. యూనిట్ లక్ష్యాలు సాధించేందుకు వివిధ కృత్యాలను, బోధనా సామాగ్రిని, మూల్యాంకన సాధనాలను పొందుపరుస్తూ తయారు చేసిన విస్తృత పథకం?

జ. యూనిట్ పథకం

14. మంచి యూనిట్‌కు ఉండాల్సిన లక్షణాలు?

జ. 1) విద్యార్థి కేంద్రీకృతం 2) కృత్య అనుభవం 3) యూనిట్ నిడివి 4) భవిష్యత్ అవసరాలు 5) నిత్యజీవితంతో సంబంధం 6) యూనిట్ భావన 7) లక్ష్య సాధన 8) శీర్షిక 9) పరామర్శ గ్రంథాలు

15. యూనిట్ స్వరూప నిర్మాణం?

జ. 1) యూనిట్ భావన 2) సాధారణ లక్ష్యాలు 3) నిర్దిష్ట లక్ష్యాలు 4) ప్రవర్తనా లక్ష్యాలు 5) అభ్యసన విషయాన్ని అందించడం 6) యూనిట్ సారాంశం 7) మూల్యాంకనం 8) ఉపయుక్త గ్రంథ సూచిక

16. విద్యార్థి సాధనను కొలవవచ్చు అని పేర్కొన్న శాస్త్రవేత్త?

జ. గ్లేసస్

17. దేని తయారీలో విద్యార్థుల పూర్వ అనుభవాలను, విషయ జ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకోవాలి?

జ. యూనిట్ తయారీలో

18. యూనిట్ పథకం అమల్లోని దశలు?

జ. 1) ప్రారంభక సోపానం

2) అభివృద్ధి పరిచయ సోపానం

3) పునశ్చరణ

4) ఉపసంహరణ సోపానం

19. యూనిట్ పథకంలోని ఏ దశలో ఉపాధ్యాయుడు విద్యార్థుల పూర్వ విజ్ఞానానికి, ప్రస్తుతం అందించబోయే జ్ఞానానికి సంబంధమేర్పరచి ప్రేరణ కలిగించాలి?

జ. ప్రారంభక సోపానం

20. ఏ దశలో విద్యార్థులకు నూతన అభ్యసనానుభవాలను అందిస్తారు?

జ. అభివృద్ధిపరిచే సోపానం

21. అవగాహన, నైపుణ్యాలు పెంపొందించడానికి విషయ భాగాన్ని, కృత్యాలను సమ్మేళనపరచడం అనేది యూనిట్ పథకంలోని ఏ దశ ముఖ్య ఉద్దేశం?

జ. అభివృద్ధిపరిచే సోపానం

22. యూనిట్ పథకంలోని ఏ సోపానం విద్యార్థుల అవగాహనకు సహాయం చేస్తుంది?

జ. పునశ్చరణ

23. ఏ దశలో మూల్యాంకన పద్ధతులుంటాయి?

జ. ఉపసంహరణ సోపానం

24. కృత్రిమ విషయాలను తొలగించి ముఖ్యాంశాలపై దృష్టి పెట్టడానికి వీలయ్యే పథకం?

జ. యూనిట్ పథకం

25. వివిధ రకాల సామర్థ్యాలను దృష్టిలో ఉంచుకొని అభ్యసనాకృత్యాలను రూపొందించే పథకం?

జ. యూనిట్ పథకం

26. సమీప భవిష్యత్తులో ఉపాధ్యాయుడు జరిపే చర్య కోసం రూపొందించిన పథకం?

జ. పాఠ్య పథకం

27. అభ్యసనానుభవాలను సరైన రీతిలో విద్యార్థులకు అందించడానికి తోడ్పడే పథకం?

జ. పాఠ్య పథకం

28. యూనిట్ పథకంలో పేర్కొన్న సబ్ యూనిట్‌లలో ఓ పీరియడ్ వ్యవధిలో బోధించే విషయమై విస్తృతంగా తయారు చేసే పథకం?

జ. పాఠ్య పథకం

29. పాఠ్య పథకం అనేది ఓ కార్యాచరణ పథకం అందులో ఉపాధ్యాయుడి తత్త్వం, విద్యార్థులు గురించి అతడికి ఉన్న సమాచారం, బోధించాల్సిన విషయం గురించి అతడికి జ్ఞానం, వంటి విషయాలు ఉంటాయని పేర్కొన్నది?

జ. లెస్టర్ బి. సేండ్స్

30. మన దేశంలో పేరు పొందిన పాఠ్యపథక రకాలు?

జ. 1) హెర్బార్ట్ విధానం 2) బ్లూ మూల్యాంకన విధానం 3) ఆర్.సి.ఈ.ఎం. విధానం

31. హెర్బార్ట్ విధానం రూపొందించింది?

జ. జోహన్ ఫ్రెడరిక్ హెర్బార్ట్ (జర్మనీ)

32. హెర్బార్ట్ విధానం దేనిపై ఆధారపడి ఉంది?

జ. APPRECEPTIVE MASS Theory of Learning

33. హెర్బార్ట్ విధానంపై ప్రభావితం చూపే సిద్ధాంతం?

జ. Classical Human Organisation Theory

34. హెర్బార్ట్ విధానంలో బోధనా కృత్యాలను ఎన్ని దశలుగా రూపొందించారు?

జ. 5 దశలు

35. హెర్బార్ట్ పాఠ్యపథక రచనలోని దశలు?

జ. 1) సన్నాహం 2) హాజరు పరచడం 3) పోలిక లేదా సంసర్గం
4) సాధారణీకరణం 5) అన్వయం 6) పునరావృతం

36. హెర్బార్ట్ పాఠ్యపథకంలోని ఏ దశ తెలిసిన విషయం నుంచి తెలియని విషయం వైపునకు విద్యార్థిని తీసుకెళ్ళడానికి తోడ్పడుతుంది?

జ. సన్నాహం

37. ఏ దశలో బోధించబోయే పాఠ్యాంశానికి సంబంధించి విద్యార్థి పూర్వజ్ఞానం తెలుసుకుంటారు?

జ. సన్నాహం

38.విద్యార్థి సాధననునిరంతరం గమనిస్తూ దానికిఅనుగుణంగా అభ్యసనానుభవాలు పొందుపరిచే దశ?

జ. హాజరుపరచడం

39. ఏ దశలో పోల్చడం, విశ్లేషించడం ద్వారా స్పష్టమైన భావన ఏర్పడుతుంది?

జ. సంసర్గం

40. విద్యార్థులు సాధించిన జ్ఞానాన్ని ఏ దశలో పరీక్షిస్తారు?

జ. పునరావృతం

41. పూర్వ జ్ఞానాన్ని పరీక్షించడం, ఉన్ముఖీకరణం, శీర్షికా ప్రకటన అనే అంశాలు ఉండే కృత్యం?

జ. పరిచయ కృత్యాలు

42. హాజరు పరచడం, బోధనోపకరణాల వినియోగం, విషయాన్ని నల్లబల్లపై ప్రదర్శించడం అనే అంశాలు ఏ కృత్యంలో ఉన్నాయి?

జ. అభివృద్ధి కృత్యాలు

43. సాధారణీకరణాన్ని రూపొందించడం, సింహావలోకనం చేయడం, నియోజనం చేయడం అనేవి ఏ కృత్యంలో అంశాలు?

జ. సమ్మిళిత కృత్యాలు

44. అన్ని సబ్జెక్టుల బోధనకు అనుకూలంగా ఉండే పాఠ్య పథక విధానం?

జ. హెర్బార్ట్ విధానం

45. ఏ పాఠ్యపథక విధానంలో ఆగమన, నిగమన పద్ధతులను ఉపయోగిస్తారు?

జ. హెర్బార్ట్ విధానం

46. ఏ పాఠ్యపథక విధానం కేవలం జ్ఞానరంగానికి, విషయాన్ని హాజరుపరచడం అనే అంశానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తుంది అనే పరిమితి కలదు?

జ. హెర్బార్ట్ విధానం

47. జ్ఞాన రంగానికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చే పాఠ్యపథకం?

జ. హెర్బార్ట్ విధానం

48. విద్యా ప్రక్రియను మూడు ధృవాల సమ్మిళిత కృత్యంగా భావించే విధానం?

జ. బ్లూమ్ విధానం

49. బ్లూమ్ విధానంలోని సోపానాలు?

జ. 3

50. ఏదైనా ఓ కృత్యం చివరి ఫలితం అని దేనిని చెప్పవచ్చు?

జ. లక్ష్యం

51. విద్యార్థుల్లో ఆశించిన ప్రవర్తనా మార్పులు?

జ. విద్యా లక్ష్యాలు

52. విద్యార్థికి, విషయానికి దగ్గర సంబంధం ఏర్పరిచి విద్యార్థిలో ఆశించిన మార్పును తెచ్చేవి?

జ. అభ్యసనానుభవాలు

53. ఉపన్యసించడం, ప్రదర్శన, చార్ట్, నమూనాలు, ఇంటి పని మొదలైన అభ్యసనానుభవాలు ఏ బోధనా లక్ష్యానికి చెందినవి?

జ. జ్ఞాన లక్ష్యం

54. ప్రశ్న-జవాబు, బృందంలోచర్చ, చిత్ర లేఖనం, నమూనాలు, పాఠ్య పుస్తకాలు వంటి అభ్యసనానుభవాలున్న లక్ష్యం?

జ. అవగాహన లక్ష్యం

55. పరస్పర చర్చలు, ప్రశ్నలు, పాఠ్య పుస్తకం వ్యాఖ్యానించడం మొదలైనవి ఏ లక్ష్యానికి చెందినవి?

జ. అన్వయం

56. అభిరుచి బోధనా లక్ష్యానికి సంబంధించిన అభ్యసనానుభవాలు?

జ. ఇంటిపని, విహార యాత్రలు, ప్రాజెక్టు పద్ధతి సేకరణ

57. నైపుణ్యానికి సంబంధించిన అభ్యసనానుభవాలు?

జ. సమస్యా పరిష్కార పద్ధతి, వ్యక్తిగత ప్రయోగ నిర్వహణ, సెమినార్

58. జ్ఞాన రంగానికి చెందిన మూల్యాంకన సాధనాలు?

జ. మౌఖికం, పరిశీలన, లక్ష్యాత్మక వ్యాసరూప ప్రశ్నలు

59. భావావేశ రంగానికి చెందిన మూల్యాంకన సాధనాలు?

జ. పరిశీలన, అభిరుచి శోధనలు, వ్యాసరూప ప్రశ్నలు

60. మానసిక చలనాత్మక రంగానికి చెందిన మూల్యాంకన సాధనాలు?

జ. పరిశీలన, ప్రయోగ నిర్వహణ పరీక్ష, విద్యార్థి ప్రదర్శన, ఇంటర్వ్యూ

61. విషయ విశ్లేషణ సంబంధిత లక్ష్యాల ఆధారంగా ఓక్రమ పద్ధతిలో బోధన జరిగే పాఠ్య పథక విధానం?

జ. బ్లూమ్ విధానం

62. విద్యార్థి కేంద్రీకృత తరగతి గది రూపకల్పనకు ఏ ఉపగమనం దోహదం చేస్తుంది?

జ. బ్లూమ్ విధానం

63. బ్లూమ్ విధానంలోని పాఠ్య పథక నమూనా దశలు?

జ. 1) స్పష్టీకరణలు 2) హాజరు పరచడం 3) మూల్యాంకనం 4) ఇంటిపని

64. ఫలవంతమైన బోధన అంటే తాను పని చేసే వాతావరణంలోని వ్యక్తుల చేత మెప్పు పొందేలా. నిర్ధారిత ఫలితాల సాధనకు ప్రత్యేక రీతిలో ఉపాధ్యాయుడి సామర్థ్యం అని పేర్కొన్నది?

జ. బిడిల్

65. ఫలవంతమైన బోధనకు సహకరించే అంశాలు?

జ. 1) ఉన్ముఖీకరణం 2) వ్యవస్థీకరనం 3) జ్ఞానేంద్రియాల ఉపయోగం 4) ప్రశ్నించడం

66. విద్యార్థి అసాంతం పాఠంపై నిమగ్నమయ్యేలా చేయడానికి తోడ్పడే అంశం?

జ. ఉన్ముఖీకరణం

67. ఆర్.సి.శర్మ అభివృద్ధిపరిచిన మాపనాన్ని గురించి ఏ పుస్తకంలో రాశారు?

జ. Modern Science Teaching

68. ఎవరి వాదన ప్రకారం మన జ్ఞానమంతా భావనల ద్వారా వస్తుంది?

జ. సోక్రటీస్

69. ఓ వ్యక్తి జ్ఞానాన్ని, నైపుణ్యాలను, వారి వైఖరులను, చింతనా పద్ధతులను సంపాదిస్తూ ధారణ చేస్తూ వినియోగిస్తున్నప్పుడు అతడి ప్రవర్తన ఏ ప్రక్రియ ద్వారా సంస్కరించబడుతుందో ఆ ప్రక్రియే అభ్యసనం అన్నది?

జ. కొలిస్నీక్

70. మన చుట్టూ ఉన్న ప్రపంచంలో మనం చేసే పనులు, పరిశీలనల వల్ల ఇంచుమించు శాశ్వతంగా పరిష్కరించే ప్రక్రియే అభ్యసనం అని పేర్కొన్నది?

జ. మన్

71. అభ్యసనానుభవాలను అభివృద్ధిపరిచే విధానాలు?

జ. వైషమ్య పద్ధతి, గుర్తింపు పద్ధతి

72. మొదటి రకం వర్గీకరణ ప్రకారం అభ్యసనానుభవాల రకాలు?

జ. 1) ప్రత్యక్ష అనుభవాలు 2) ప్రతినిధిత్వ అనుభవాలు 3) పరోక్ష అనుభవాలు

73. వ్యక్తులు లేదా మాధ్యమాలు లేకుండా నేరుగా పరిస్థితులతో చర్య వల్ల పొందే అనుభవాలు?

జ. ప్రత్యక్ష అనుభవాలు

74. ప్రత్యక్ష అనుభవాలకు ఉదాహరణలు?

జ. మొక్కలు, జంతువులను పరిశీలించడం, చిత్రాలను గీయడం, నమూనాలు తయారు చేయడం

75. ప్రత్యక్షంగా చూడలేని వస్తువులను ఏ అనుభవాల ద్వారా తెలియచేయవచ్చు?

జ. ప్రతినిధిత్వ అనుభవాలు

76. ప్రతినిధిత్వ అనుభవాలకు ఉదాహరణలు?

జ. అతిచిన్న వస్తువులు (రక్తకణాలు), అతిపెద్ద అంశాలు (ఖండాలు), ఊహా నిర్మాణాలు (డీఎన్ఏ)

77. ఏ అనుభవాలను నమూనా, మాదిరి, చిత్రాల ద్వారా కల్పించవచ్చు?

జ. ప్రతినిధిత్వ అనుభవాలు

78. నేరుగా పరిస్థితిని చూడకుండా ఇతర వ్యక్తుల ద్వారా లేదా మాధ్యమాల ద్వారా అందించే జ్ఞానాన్ని ఏ అనుభవంగా చెప్పవచ్చు?

జ. పరోక్ష అనుభవాలు

79. పరోక్ష అనుభవాలకు ఉదాహరణలు?

జ. పుస్తకాలు, పత్రికలు, ఉపన్యాసాలు, ఫోటోగ్రాఫ్‌లు, రేడియో, టెలివిజన్

80. జ్ఞానేంద్రియాల ఆధారంగా అభ్యసనానుభవాలను ఎన్ని రకాలుగా వర్గీకరించారు? అవి ఏవి?

జ. 2 1) శాబ్దిక అనుభవాలు 2) అశాబ్దిక అనుభవాలు

81. శబ్దం (చెవి) ద్వారా పొందే అనుభవాలు?

జ. శాబ్దిక అనుభవాలు

82. చెవి తప్ప మిగిలిన జ్ఞానేంద్రియాల ద్వారా లభించే అనుభవాలు?

జ. అశాబ్దిక అనుభవాలు

83. అశాబ్దిక అనుభవాలేవి?

జ. 1) ప్రకృతిలో వివిధ మొక్కల, జంతువుల పరిశీలన

2)పుష్పాలు సేకరించడం

3) చిత్రాలు, పటాలు, నమూనాలు చూడడం

4) వివిధ వస్తువుల తయారీ

84. అభ్యసనానుభవాల వనరులు?

జ. గృహం

సమాజం

పాఠశాల

స్నేహితులు

తరగతి గది

బహుళ ప్రసార సాధనాలు

85. పాఠ్య బోధన విమర్శ మాపనిలో గ్రేడ్ విలువలు?

జ. A → 90% - 100%

B → 70% - 90%

C → 30% - 70%

D → 10% - 30%

E → 10% కంటే తక్కువ